ప్రజాశక్తి

ఆదివారం 6 జులై 2025 | 8 పేజీలు

గుంటూరు | పల్నాడు





కొనుగోలు జాప్యం.. పెరుగుతన్న నష్టం..

అరకొరగా పొగాకు కొనుగోళ్లు - నాణ్యత సాకుతో ధరలోనూ కోత



ప్రజాశక్తి-చిలకలూరిపేట

రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని మార్క్‌ఫెడ్, పొగాకు కంపెనీల ద్వారా కొనుగోలు చేస్తామని చేస్తున్న ప్రకటనలు ఆచరణ రూపం దాల్చడం లేదు. గత గురువారం మార్క్‌ఫెడ్ 130 క్వింటాళ్లు మాత్రమే కొనగా 45 క్వింటాళ్లు రిటర్న్ చేసింది. ఐటిసి 150 క్వింటాళ్లు కొనుగోలు చేసింది. శుక్రవారం మార్క్‌ఫెడ్ 180 క్వింటాళ్లు, ఐటిసి 145 క్వింటాళ్లు కొన్నాయి. చిలకలూరిపేట మండలంలోనే రైతుల వద్ద సుమారు లక్షా 20 వేల క్వింటాళ్ల పొగాకు ఉండగా స్థానిక మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో రోజుకు 200 క్వింటాళ్లు కొనడమే కష్టమవుతోందని, మొత్తం పొగాకును కొనడానికి ఇంకా ఎన్ని నెలలు పడుతుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పైగా నాణ్యత సాకుతో కొంత పొగాకును కొనడంలేదని, ఒకవేళ కొన్నా చాలా తక్కువ ధర ఇస్తున్నారని చెబుతున్నారు. హెచ్‌డిఎక్స్ పొగాకను ఐటిసి కంపెనీ తీసుకొండం లేదని, గతంలో కొంటామని బాండ్లు ఇచ్చినా ఇప్పుడు గేటు పాస్‌లు కూడా ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం, హెచ్‌డిఎస్స్ ఇలా... ఏ రకం పొగాకైనా తాము తాళ్లు తీసి, గ్రేడింగ్ చేసినందుకు రూ.400 వరకు ఖర్చవుతుందని, అనంతరం కొనుగోలు కేంద్రానికి చేర్చాలంటే క్వింటాళ్‌కు రూ.1100 రవాణా ఖర్చులు అవుతున్నాయని, దించుకు కూలి క్వింటాళ్‌కు రూ.50, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ.1550 వరకూ ప్రతి క్వింటాళ్ పొగాకు అమ్మడానికి తాము ఖర్చుచేయాల్సి వస్తోందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో హెచ్‌డిఎక్స్ రకాన్ని మార్క్‌ఫెడ్ అయితే రూ.6 వేలకే కొంటోంది. గతేడాది ▶ 2లో

కొర్రీలు పెట్టకుండా పొగాకు మొత్తం కొనాలి

పెదకాకాని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సిపిఎం బృందం



ప్రజాశక్తి - పెదకాకాని

పొగాకు రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని, నాశిరకంగా ఉందనే పేరుతో తెచ్చిన పొగాకును వెనక్కు తీసుకువెళ్లమనడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు తెలిపారు. శనివారం పెదకాకానిలోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి, కౌలురైతు సంఘం నాయకులు నీలాంబరం, రాజారమేష్ తదితరులతో కలసి పాశం రామారావు పరిశీలించారు. రైతులు, అధికారులతో మాట్లాడారు. జిల్లాలో 7 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ప్రభుత్వం హామి ఇచ్చి కేవలం గుంటూరు, పెదకాకానిలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను పెట్టారని, ఇది సరికాదని చెప్పారు. పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండల కేంద్రాల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాని కోరారు. ఆయా మండలాల నుండి దాదాపు 60 కిలోమీటర్లు దూరం వచ్చి పొగాకు అమ్ముకోవాల్సి వస్తుందని, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు పండించినా, కొనుగోలు కేంద్రాల్లో బయ్యర్లు సరైన ధర వేయడం లేదన్నారు. రోజుకు 400 నుండి 600 క్వింటాళ్ల పొగాకు కేంద్రాలకు వస్తుందని, నాణ్యమైన పొగాకు రూ.12వేలు, 2,3 రకాలకు రూ.9వేలు, 6వేలు చొప్పున ధరలు వేస్తున్నారని 50శాతం పొగాకు మాత్రమే ఈ ధరలు వస్తున్నాయని, మిగతా పొగాకు నిబంధనలకు విరుద్ధంగా ఉందని, వెనక్కు తీసుకువెళ్లమంటున్నారని చెప్పారు. ప్రధానంగా ప్రత్తిపాడు మండలంలో చినకోండ్రుపాడు, మల్లాయపాలెం, కోయవారిపాలెం, గోగులమూడి తదితర గ్రామాల రైతులు పొగాకు కేంద్రాలకు ▶ 2లో



పొలాల డొంక రోడ్డును కొనసాగించాలి

పరిశీలించిన సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి- తాడేపల్లి

స్థానిక పాత ఐఒసి కార్యాలయం వెనుక గల పొలాలకు వెళ్లే డొంక రోడ్డును యథావిధిగా కొనసాగించాలని అధికారులను సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. డొంక రోడ్డును సిపిఎం నాయకులతో కలిసి శనివారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వీలుగా, ఎడ్ల బండ్లు రాకపోకలు సాగించటానికి ఎప్పటినుండో ఉన్న డొంక రోడ్డును అంతే ఉంచాలన్నారు. రియల్ ఎస్టేట్ కోసం రైతుల డొంక రోడ్డును మాయం చేయటం తగదన్నారు. ఈ ప్రాంతంలో విల్లాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ముందుకొచ్చిన బిల్డర్ ప్రస్తుతం ఉన్న రైతుల పొలాల డొంక రోడ్డు పక్కగా రాకపోకలు సాగించుకోవటానికి వీలుగా పెద్ద రోడ్డు నిర్మించుకోవచ్చని చెప్పారు. రోడ్డు పక్కన పేదలు చిన్నపాటి గుడిసె వేసుకుంటే కూల్చివేసే అధికారులు, రియల్ ఎస్టేట్‌కు దారి పేరుతో ఎకరాల భూమిని ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. పరిశీలనలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు డి.విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

రియలెస్టేట్‌కు అప్పగించొద్దు

రైతు తమ్మ నరసారెడ్డి

మా తాతముత్తాతల నుండి ఇక్కడ వ్యవసాయం చేస్తున్నాం. ఈ భూములను నమ్ముకొని బతుకుతున్నాం. పొలాలకు వెళ్లే డొంక రోడ్డు నుండి కొలనుకొండ వెళ్లడానికి దారి ఉంది. ఈ దారిని రియలెస్టేట్‌కు అప్పగించకుండా ఇంతే ఉంచాలి.

జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన



8లో

కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తి మేరీ శారా ధనమ్మ

దేశ చరిత్రలోనే రికార్డుగా..

జాతీయ లోక్ అదాల్‌తోలో గుంటూరు జిల్లా కేసుల పరిష్కారంలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. దీనికితోడు 1077 సివిల్ కేసుల పరిష్కారంతో గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ దేశ న్యాయ చరిత్రలోనే తన రికార్డును నమోదు చేసింది. కేసుల పరిష్కారంలో సహకరించిన న్యాయ వాదులు, సిబ్బంది, పోలీసులకు, క్షక్షిదారులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి అభినందనలు తెలిపారు.

భూ సమీకరణకు మా భూములిచ్చేదే లేదు.. 2లో

పొన్నెకల్లు గ్రామ సభలో స్పష్టం చేసిన రైతులు - ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు

ఎఎన్‌ఎంల బదిలీల్లో గందరగోళం

ప్రమోషన్లు పొందిన వారికి పలుమార్లు కౌన్సెలింగ్ - రాజకీయ జోక్యంతో ఇష్టారాజ్యం

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

పరస్పర విరుద్ధంగా ఎఎన్‌ఎంలకు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ వైఖరిపై వైద్య ఆరోగ్యశాఖలో గందరగోళం నెలకొంది. ఇటీవల జరిగిన సచివాలయం ఎఎన్‌ఎంల బదిలీల్లో రాజకీయ జోక్యం అధికంగా ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఆప్షన్ ఇస్తే వాటి ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పిన అధికారులు ఏకపక్షంగా రాజకీయ జోక్యంతో ఇష్టం వచ్చినట్లు స్థానాలు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా జిల్లాల్లో నేరుగా కౌన్సెలింగ్, కొన్ని జిల్లాల్లో జూమ్ ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించారు. గుంటూరు జిల్లాలోని అసలేమీ నిర్వహించకుండా, ఆప్షన్ ప్రకారం కాకుండా రాజకీయ జోక్యంతో తూతూ మంత్రంగా నిర్వహించారు. దీంతో ప్రతిభ గల వారు తీవ్రంగా నష్టపోయారు. 986 మంది సచివాలయ ఎఎన్‌ఎంలు కొద్దిమంది మినహా మిగిలిన వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది మార్చి 17న జిల్లాలో 266 మందికి గ్రేడ్-3 నుంచి ఎంపీహెచ్‌ఎఫ్‌గా ప్రమోషన్ కల్పించి బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించి స్థానాలు కేటాయించారు. అయితే తాజాగా శనివారం ఐదో తేదీ వారికి కూడా కౌన్సిలింగ్ నిర్వహిస్తామంటూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు. అయితే వాటికి సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కొంతమంది ఉద్యోగులు గ్రూపులో హడావిడి చేశారు. దీంతో ఏం చేయాలో అర్థం కాక అల్లాడిపోతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ఎఎన్‌ఎంలు కోరుతున్నారు.

పేరెంట్స్ మీటింగ్ లక్ష్యాన్ని కాపాడండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్‌ని డాక్యుమెంటరీ కార్యక్రమంగా మార్చడం సరికాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దాన్ని చూడాలని యుటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, పల్నాడు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వేర్వేరుగా ప్రకటనలు జారీ చేశారు. పేరెంట్స్ మీటింగ్‌లో విట్నెస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నియమించుకొని వారితో వివరాలు మొత్తం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసి, వీడియోలు తీయించి అప్‌లోడ్ చేయించాలని సమగ్రశిక్ష రాష్ట్ర ప్రాజెక్టుడైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ, అందుకు భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయుల్ని వినియోగించడం సరికాదని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైన నెల రోజులలోపే యోగా పేరుతో వారంరోజులు, మెగా పిటిఎం పేరుతో మరో వారంరోజులు బోధన సమయం హరించుకు పోయిందని తెలిపారు. ఇప్పుడు 17 రకాల కమిటీలు, ఫొటోలు, అప్లోడ్ చేయాలని చెప్పటం సరికాదన్నారు. విద్యాశాఖకు చెందని ఒక ప్రభుత్వ ఉద్యోగిని విట్‌నెస్ అధికారిని ఎవరు ▶ 2లో



కొర్రీలు పెట్టకుండా పొగాకు మొత్తం కొనాలి

(మొదటి పేజీ తరువాయి)

వచ్చారని వారు మాట్లాడుతు తెలిపారు. పది రోజుల క్రితం స్థానిక శాసన సభ్యులు పెదనందిపాడు, కాకుమాను కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని మాట తప్పారన్నారు. ఆర్‌టిఒ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్‌లపై పొగాకు తీసుకువస్తున్నారనే నెపంతో ట్రాక్టర్ ఓనర్లు, రైతులపై పెనాల్టీ వేస్తున్నారని ఇది సరికాదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానానికి అణుగుణంగా మొత్తం పొగాకు కొనుగోలు చేయాలని లేనిచో ఆందోళన చేపడాతామని సిపిఎం నాయకులు తెలిపారు.

తెచ్చిన పొగాకు వెనక్కు తీసుకెళ్లమంటున్నారు

గద్దె జగన్మోహనరావు, కోయవారిపాలెం



నేను 52 బేళ్ల వ్యయప్రయాసలకోర్చి పొగాకు తెచ్చాను. 27బేళ్లు మాత్రమే కొని, మిగతావి నింబధనలకు విరుద్ధంగా ఉన్నాయని వెనక్కు తీసుకువెళ్లమంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితి ఉంది. అధికారులు ప్రతి కేజీ పొగాకు కొంటామన్నారని, ఇచ్చిన హామీ మేరకు కొనుగోలు చేయాలన్నారు.

ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు

వెలగా నాగేంద్రం, చినకోండ్రుపాడు



32 బేళ్లుపెదకాకాని కొనుగోలు కేంద్రానికి తెచ్చాను. 12 బేళ్లు మొదటి గ్రేడ్ క్రింద, మిగతా మొత్తం రెండు, మూడు గ్రేడ్‌ల క్రింద వేశారని వాపోయారు.కనీసం ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదు.

అయ్యపు రెడ్డి, మల్లాయపాలెం



అనేక కష్టనష్టాల కోర్చి పంట పండించాము.మూడు నెలల నుండి పంటను జాగ్రత్తగా కాపాడుకుని కొనుగోలు కేంద్రానికి తెచ్చామని, ఇక్కడ సరైన ధర లేదన్నారు.పొగాకు నాశిరకంగా ఉందనే పేరుతో 3వ గ్రేడ్ క్రింద వేసి కొనుగోలు చేయడం అన్యాయమన్నారు.

కొనుగోలు జాప్యం.. పెరుగుతన్న నష్టం..

(మొదటి పేజీ తరువాయి)

రూ.12 వేలకు కొన్నారు. దీంతో తాము నష్టాలపాలవుతున్నామని రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఎకరా పొగాకు సాగుకు రూ.లక్షన్నర వరకు ఖర్చయింది. దిగుబడి 13 క్వింటాళ్ల చొప్పున వచ్చింది. దీన్ని కొనుగోలు కేంద్రానికి చేర్చడానికి అన్ని ఖర్చులు కలిపి రూ.20 వేల వరకూ అవుతున్నాయి. మొత్తంగా రూ.1.70 లక్షలు రైతులకు ఖర్చయితే అమ్మకం ద్వారా వస్తోంది మాత్రం రూ.లక్షకు అటూఇటుగా ఉంటోంది. రూ.60-70 వేలను రైతులు నష్టపోతున్నారు. మరోవైపు కొనుగోళ్లలో నెలకొన్న ఆలస్యం వల్ల అది పొగాకు నాణ్యతపై మరింత ప్రతికూల ప్రభావం చూపి నష్టాలను మరింత పెంచుతుందనే ఆవేదనలో రైతులున్నారు.

పేరెంట్స్ మీటింగ్ లక్ష్యాన్ని కాపాడండి : యుటిఎఫ్

(మొదటి పేజీ తరువాయి)

నియమించాలని ప్రశ్నించారు. ఒక ప్రక్క విద్యార్థుల అవుట్‌పుట్ కోసం పర్యవేక్షణ అధికారులు వస్తారని చెబుతూ, మరోప్రక్క బోధనేతర కార్యక్రమాలు పెంచుతూ వాటి చుట్టూ ఉపాధ్యాయులను తిప్పుతున్నారని విమర్శించారు. ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా బోధనేతర కార్యక్రమాల పేరుతో ఒత్తిడికి గురిచేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల ప్రాధాన్యత అవసరమైన మేరకే ఉండాలని పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నాలుగు న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. నాలుగు న్యాయస్థానాల పరిధిలో శనివారం జరిగిన లోక్‌అదాలత్ 868 కేసులు పరిష్కారమయ్యాయి. నాలుగు బెంచ్‌లుగా నిర్వహించారు. మొదటి బెంచ్‌కు న్యాయమూర్తిగా మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ్‌కుమార్‌రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు వ్యవహరించారు. రెండవ బెంచ్‌కు న్యాయమూర్తిగా సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), తౌషిద్ హుస్సేన్ లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాది పాటిబండ్ల రవి వ్యవహారించారు. 3వ బెంచ్‌కు న్యాయమూర్తిగా 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.ప్రియదర్శిని లోక్ అదాలత్ సభ్యులుగా ఆకుల నాగార్జున వ్యవహరించారు. 4వబెంచ్ కు న్యాయమూర్తిగా, రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జె.సుజిత్ కుమార్, సభ్యులుగా న్యాయవాది కె.అనిల్ కుమార్ వ్యవహరించారు.

ప్రజాశక్తి - మాచర్ల

సాధారణ కోర్టు తీర్పుల్లో కక్షిదారుడు ఒక్కరే విజయం సాధిస్తే.. లోక్ అదాలత్‌లో ఇరు వర్గాలు రాజీకావడంతో ఇరువురు విజయం సాధించినట్లేనని ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీనివాస్ కళ్యాణ్ అన్నారు. శనివారం మాచర్ల మండల న్యాయ సేవా కమిటి మాచర్ల ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్‌లో క్రిమినల్ 63, ఎక్సైజ్ 13, చెక్ బౌన్స్ 7, బ్యాంకు 8, సివిల్ 2, ఈపీ 18, ఎస్‌టి 117, పిఎల్ లు 7, మొత్తం 247 కేసులు పరిష్కారం కాగా వీటి విలువ 1,50,90,182 రూపాయలుగా తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కక్షిదారులు తమపై ఉన్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని 11వ జిల్లా అదనపు జడ్జి డి.శ్రీనివాసులు తెలిపారు. తెనాలి న్యాయస్థానాల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడానికి 5 బెంచులను ఏర్పాటు చేయగా మొత్తం 669 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిల్లో 100 సివిల్ కేసులు, 562 క్రిమినల్ కేసులు, 7 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి శ్రీనివాసులు తెలిపారు. సుమారు రూ.5.27 కోట్లు బాధితులకు పరిహారం అందజేశారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోక్సో కోర్ట్ న్యాయమూర్తి ఎం.ఇందిరా ప్రియదర్శిని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శ్రీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వివేక్ వర్ధన్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి రాజశేఖర్, లోక్ అదాలత్ మెంబర్లుగా కె.వి.ల్ ప్రభావతి, ఖాదర్ హుస్సేన్, సి.హెచ్ శారదా, జి వెంకయ్య, రావూరి దయాకిరణ్ వ్యవహరించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బేతల ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ అన్నం పిన్నారావు, సెక్రటరీ హరిదాసు గౌరీ శంకర్, న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో కేసులను పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు



మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారా కోడూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు పర్యావరణహితం పేరుతో శనివారం మొక్కలు నాటారు. హెచ్‌ఎం ఎం.ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని కెనరా బ్యాంకు సౌజన్యంతో చేపట్టారు. కెనరా బ్యాంకు స్థాపించి 120 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా పర్యావరణ హితం కోరి పచ్చదనం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై పదో తారీకు మెగా పేరెంట్స్ రోజున అమ్మకు వందనం కార్యక్రమం సందర్భంగా అమ్మ పేరుతో మొక్కలాటే కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్నామన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు పెంచేందుకు అవకాశం ఉన్న విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశామని చెప్పారు. పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటిన విద్యార్థుల్ని హెచ్‌ఎంతోపాటు కెనరా బ్యాంక్ అధికారులు రామకృష్ణ, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు అభినందించారు.

శేకూరుపాలెంలో సుపరిపాలన తొలి అడుగు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శేకూరుపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేశారు. గ్రామంలో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సంబంధిత అధికారులతో అక్కడే మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. టిడిపి మండల అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ, నాయకులు, వి.రంగారావు, ఖాదర్ భాషా పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వేజండ్లలో దాతల సహకారంతో విద్యార్థులకు సంవత్సరం సరిపడా నోట్ పుస్తకాలు, స్టేషనరీని శనివారం పంపిణీ చేశారు. రాచపూడి సునీల్ కుమార్, క్రాంతి కుమార్, తోట సాంబశివరావు వీటిని సమకూర్చినట్లు హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఆర్.సుబ్బారావు విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తోట భువనేశ్వరి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, సతీష్, సఫియా బేగం పాల్గొన్నారు.

మన టిడిపి యాప్ పై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

'మన టిడిపి యాప్' స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులకు అగాహన కల్పించారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడారు. 'ఇంటింటికి ప్రచారంలో భాగంగా రూపొందించిన ఈ సాంకేతిక విధానం గురించి కార్యకర్తలతో మాట్లాడి వివరించారు

మిషన్ గ్రీన్ అమలుపై స్టేక్ హోల్డర్ల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఆహ్లాదకరమైన హరిత వాతావరణం అందించడానికి మిషన్ గ్రీన్ అమలు, వీధి వ్యాపారులకు జోన్ల ఏర్పాటు అంశాలపై స్టేక్ హోల్డర్లు, సీనియర్ సిటిజన్స్ సూచనలు, సలహాల కోసం ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నగర కమిసనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని స్టేక్ హెూల్డర్స్, సీనియర్ సిటిజన్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ సూచనలు అందించాలని కోరారు.



సెయింట్ ఆన్స్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఐక్యూఎసి సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బందికి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో గైనకాలజిస్ట్ భానుతేజ, మెడికల్ క్యాంప్ మేనేజర్ సహాయ బృందం అధ్యాపకులకు, వివిధ రకాలైన బిపి, షుగర్, ఇసిజి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, ఎన్‌సిసి ప్రోగ్రామ్ ఆఫీసర్ ఐ.ఆదిలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, కె.సుస్మిత పాల్గన్నారు.

కుట్టు మిషన్ మరమ్మతులపై ఉచిత శిక్షణ


ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ఆధ్వర్యంలో గుంటూరు భావిలాల గోపాలకృష్ణ సంస్థలో సేవా భారతి విభాగం ద్వారా కుట్టు పనిపై శిక్షణ పొందుతున్న మహిళలకు కుట్టు మిషన్ మరమ్మతులపై శిక్షణ ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ డాక్టర్ బి.భబిత తెలిపారు. ఇన్‌ఛార్జి విసి కె.గంగాధరరావు హాజరై మాట్లాడుతూ లింగ వివక్షత ఉండరాదని, ఉన్నతంగా మహిళలు ఎదగాలని ఆకాంక్షించారు. సేవా భారతి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్‌ఎన్ చారి, సిఎస్‌ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎంవి రమణ, సేవా భారతి జిల్లా కార్యదర్శి జాగు శ్రీనివాస్, షేక్ కరీముల్లా ఎన్.శ్యామల పాల్గొన్నారు.

ఎఎం రెడ్డి ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలో గల ఎఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో శనివారం హెటిరో ఫార్మ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు 27 మంది ఉద్యోగాలు సాధించారని ఎఎంరెడ్డి ఫార్మసీ కళాశాలల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఫార్మరంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. హెటిరో ఫార్మసీ విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారని తెలిపారు. సంస్థ ప్రతినిధులు బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ విద్యార్థులకు వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష, హెచ్‌ఆర్, పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ప్లేస్మెంట్ సెల్ అధికారి ఎం. మురళీకష్ణ, కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీ సురేఖ మరియు విభాగాధిపతులు అభినందించారు.

పంటల బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలం లో ఖరీఫ్ 2025 లో ప్రత్తి సాగు చేయు రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా, వరి, కంది, ఎర్ర మిరప సాగుచేయు రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంటలు బీమా చేయించు కోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కష్ణయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ వరి పంటకు ఎకరాకు రూ.80లు ప్రీమియం చెల్లించుటకు ఆగస్టు 15వ తేదీ లోపు అవకాశం ఉందన్నారు. కంది పంటకు ఎకరాకు రూ.40లు, ఎర్ర మిరప సాగు చేయ రైతులు ఎకరాకు రూ.360లు ప్రీమియం చెల్లించుటకు జులై 31వ తేదీ లోపు చెల్లించవచ్చునన్నారు. దిగుబడి ఆధారిత పంటల బీమా లోగా చెల్లించాలని సూచించారు. ప్రత్తి పంట సాగు చేయు రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా కింద ఎకరాకు 1900 రూపాయలు చొప్పున ప్రీమియం జులై 15 లోపు చెల్లించి పంటల బీమా చేయించు కోవాలన్నారు. బ్యాంక్ లో రుణాలు పొందని రైతులు పంట సాగు పత్రం గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందినుండి పొంది దగ్గర లోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్, పోస్టు ఆఫీసు, గ్రామ సచివాలయంలో డిఎ ద్వారా బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించవచ్చునన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- పెదకూరపాడు

ఎన్నికల విధులు బూత్ లెవెల్ ఆఫీసర్ కచ్చితంగా తెలుసుకోవాలని నియోజకవర్గ ఈఆర్వో ఎం.ఉమాదేవి కోరారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అచ్చంపేట, బెల్లంకొండ మండల బూత్‌లెవెల్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెదకూరపాడు తహసీల్దార్ ఎన్ ధనలక్ష్మి, ఏఎల్ఎం టి. రాము, మాస్టర్ ట్రైనర్ న్యాంతుల్లా , సాంబశివరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఉన్నారు.

విట్నస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలలో ఈనెల 10వ తేదీన జరగాల్సిన మెగా పేరెంట్ టీచర్స్ సమా వేశంలో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యా యులే నియమించుకుని వారిచేత వీడియోలు తీయించి అప్లోడ్ చేయాలనీ, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వు లను తక్షణం రద్దు చేయాలని ఎస్టియూ రాష్ట్ర ఆర్థిక కార్య దర్శి కే కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పిటిఎంకార్యక్రమాన్ని డాక్యుమెంట్‌గా మార్చడం సరికాదని, విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా మార్చాలని కోరుతున్నా మన్నారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యా యులను వినియోగిస్తుందన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు, చిలకలూరి పేట పట్టణ అధక్షులు మేకల కోటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి వడ్లన అజయ్ ప్రకాష్ చిలకలూరిపేట మండలాధ్య క్షులు బొంతరవి, పట్టణ నాయకులు చిలకావీరయ్య అట్లూరి శ్రీనివాసరావు సోమల నాయక్ యం. చిన్న వెంకట స్వామి ఏడుకొండలు పాల్గొన్నారు.

జిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ నల్లపాటికి ప్రముఖుల నివాళి



నల్లపాటికి నివాళి అర్పిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ నల్లపాటి శివరామ చంద్రశేఖరావు (83) శుక్రవారం హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నరసరావు పేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామం సర్పంచ్‌గా, సొసైటీ ఛైర్మన్ గా నరసరావుపేట జడిపిటిసి గా పని చేశారు. నల్లపాటి చంద్రం పెదనాన్న నల్లపాటి వెంకట్రామయ్య ఆంధ్ర రాష్ట్ర తొలి స్పీకర్ గా పని చేశారు. ఆయన పెద్ద కుమారుడు నల్లపాటి రామచంద్రప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శిగా పని చేస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, రాష్ట్ర గ్రంధాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, డాక్టర్ చదలవాడ ఆదిత్య, పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, టిడిపి, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, నల్లపాటి చంద్రం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నల్లపాటి చంద్రం అంతిమయాత్రలో వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం - ఆర్టీసీ బస్సు ఢీ
ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల

గుంటూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగినది. ఎస్ఐ సిహెచ్. నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మంచికళ్ళు వెళ్లి నూతన యమహా ద్విచక్ర వాహనంపై వస్తున్న దాసరి రాజశేఖర్, తాయా నరసింహులు మాచర్లకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టారు ఈ ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలై రహదారిపై అపస్మారక స్థితిలో పడిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది అంతలో జర్నలిస్టులు జోక్యం చేసుకొని కాళ్లు విరగడంతో పాటు తలకు గాయాలైన ఇరువురిని స్కూలు వ్యానులో గురజాల ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసంనరసరావుపేటకు తరలించారు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం ఈ మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గాయపడిన దాసరి రాజశేఖర్, తాయా నరసింహులు

అధ్యాపకులకు ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అధ్యాపకులు నిరంతరం కొత్త అంశాలు నేర్చుకొని మెరు గైన బోధనా విధానాలు అవలంబించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంచాలని పెంచాలని తిరుమల ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అధ్యాపకులకు సూచిం చారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 1వ తేదీ నుండి అధ్యాపకులకు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, హాండ్స్ ఆన్ డీప్ లెర్నింగ్ ఇంప్లిమెంట్, సిఎంఎస్ , ఎల్ ఎస్ టీఎంస్ కొరకు రియల్ విరిల్ట్ ప్రాబ్లమ్స్ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం విద్యార్థుల మాదిరి నేర్చుకొని విద్యార్థులకు ఒత్తిడి లేని రీతిలో బోధించాలని సూచించారు. అధ్యాప కులబోధనలో నాణ్యతను పెంచడం ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్క రణలకు రూప శిల్పిలు అవుతారన్నారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా వ్యవహరించిన సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఎం అపర్ణ మాట్లాడుతూ అధ్యాపకులు ఇటువంటి కార్యక్రమాలద్వారా నూతన సాంకేతి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ ట్రావెల్ సత్యనారాయణ,వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

27 మంది విద్యార్థులకు కొలువులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరి వారి పాలెం గ్రామ పరిధిలో గల ఏఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో హెటిరో ఫార్మ లిమి టెడ్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు 27 మంది కొలువులు సాధించారని కళాశాలల కార్య దర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్

ప్రజాశక్తి - పెదకాకాని



సీజ్ చేసిన వాహనం

రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని శనివారం తెల్లవారు జామున పెద కాకాని పోలీసులు అదుపు లోనికి తీసుకున్నారు. దుగ్గిరాల నుండి నాలుగు క్వింటాలను తరలిస్తున్నట్టు గుర్తించి వాహనాన్ని, గుంటూరు సంగడి గుంటకు చెందిన డ్రైవర్ తలపరెడ్డి సుధాకరరెడ్డి, యారవ వివేకా నందరెడ్డిని అదుపులోనికి తీసుకోని వాహనాన్ని సీజ్ చేసి నట్లు పెదకాకాని పోలీసులు తెలియజేశారు.



దగ్ధమైన మీరయ్య బార్బర్ షాప్

బార్బర్ షాపు దగ్ధం - రూ. లక్ష నష్టం

ప్రజాశక్తి - దుర్గి

మండల కేంద్రమైన దుర్గిలో గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఇటీవల ఏర్పాటు చేసుకున్న బార్బర్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతి అయిన విషయం శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి దుర్గి గ్రామానికి చెందిన మీరయ్య తన భార్య సహాయంతో డ్వాక్రా గ్రూపులో ఉండి వచ్చిన డబ్బుతో ఇటీవలే బార్బర్ షాప్ పెట్టుకున్నారు. మీరయ్య ఉదయం పూట షాప్ చూసుకుంటూ అనంతరం కూలికి వెళ్లేవాడు. విద్యుత్ తీగలు తగిలి షాపు పూర్తిగా దగ్ధమైనట్లు స్థానికుల ద్వారా తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకున్నారు. మాచర్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చేలోపే బార్బర్ షాప్‌లో ఉన్న ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయిందని మీరయ్య విలేకరులకు తెలిపారు. మాచర్ల ఫైర్ స్టేషన్ అధికారి ఎస్ .దుర్గాప్రసాద్ నష్టం రూ.లక్ష వరకు ఉంటుందని అంచనా వేసి ధృవీకరణ పత్రాన్ని మేరకు అందజేశారు. షాపు దగ్ధమైన విషయాన్ని దుర్గి గ్రామ విఆర్ఓ వెంకటేశ్వర్లు అంచనా వేసి తహశీల్దార్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.



బంగారుపతకం అందుకుంటున్న

ఈశ్వర్ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కాకినాడ జెఎన్‌టియు యునివర్సిటిలో జరిగిన 11వ స్నాతకోత్సవంలో నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామ పరిధిలోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్ధి ఈర్ల ఉషశ్రీ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు శనివారం తెలిపారు. 2015 వ సంవత్సరంలో నుంచి ఇప్పటి వరకు యునివర్సిటి స్థాయిలో వరుసగా 6 గోల్డ్ మెడల్స్ ను ఈశ్వర్ కళాశాల కైవసం చేసుకుందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, ఉషశ్రీ కి రూ 10 వేలు పారితోషికం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్. మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమాలు ఉషశ్రీని ఆమె తలితండ్రులను సత్కరించారు.

రావూరి భరద్వాజ జయంతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం జనవిజ్ఞాన వేదిక, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా వితపు బాలసుబ్రమణ్యం రాసిన, జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన "ప్రజా సైన్స్ ఉద్యమం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత రావూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ భరద్వాజ 6వ తరగతి చదువుతూ ఇంటి నుండి పారిపోయి సాహిత్యంలో ఇచ్చే అత్యుత్తమ పురస్కారమైన జ్ఞానపీఠ అవార్డు పొందిన వైనాన్ని వివరించారు. కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు అనడానికి రావూరి భరద్వాజకు మించి న ఉదాహరణ మరొకటి లేదన్నారు. తను రాసిన పాకుడు రాళ్ళు నవల సమాజంలో ఎందరో యువతుల జీవితాలను బాగు చేసిందన్నారు. కార్యక్రమంలో లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి చేవూరి కష్ణమూర్తి, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు, ఇంచార్జ్ గ్రంధాలయ అధికారి డి.వీర్రాజు, పలువురు పాఠకులు ఉన్నారు.



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సిపిఎం పట్టణం కార్యదర్శి ధరణికోట విమల పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాల గురించి సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 21, 22 వార్డుల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ధర్మకోట విమల మాట్లాడుతూ మీ అనుమతి లేకుండా మోసపు మాటలు బెదిరింపులకు పాల్పడుతూ స్మాటర్ మీటర్లు బిగిస్తున్నారనీ, దీనివల్ల శాశ్వతంగా విపరీతమైన భారాలు పడతాయని చెప్పారు. విమల వెంట సిఐటియు పట్టణ కన్వీనర్ జడ రాజ్ కుమార్, సిపిఐ ఏరియా సమితి కార్యదర్శి టి.బాబురావుపాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎన్నార్టీ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహం వద్ద స్మార్ట్ మీటర్లు బిగించవద్దని నిరసన కార్యక్రమం వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇంటింటికీ బిగించడం ఆపాలని సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు కొల్ల రాజమోహన్, సిహెచ్ నిర్మల, షేక్ సుభాని, డి.వరహాలు, సాతులూరి కృపారావు, టి ప్రతాపరెడ్డి, పి శివ పార్వతి, పిభారతి, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలో పశు వైద్యాధికారులు చేపడుతున్న నట్టల నివారణ కార్యక్రమం సన్నజీవుల పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని రాజుపాలెం ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ జి. వీరయ్య కోరారు. శనివారం మండలంలోని చంద్రాజు పాలెం గ్రామ పరిధిలోని కందిపాడు గ్రామంలో ఆయన నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. గొర్రెలు మేకలలో నట్టల వ్యాధి సాధారణంగా వస్తుందనీ, వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది ఎల్ఎస్ఏ నజీర్ అహ్మద్, ఏహెచ్ఏ దేవయ్య. భార్గవ్. నాగార్జున. రోజా రాణి గోపాలమిత్ర కాశీ రావు, బెల్లంకొండ వెటర్నరీ అసిస్టెంట్ అరుణ గ్రామ పశువుల రైతులు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వామపక్షాలు, కాంగ్రెస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు



మాచర్ల సమావేశంలో నినాదాలు చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలింబిస్తున్నాయని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. ఈ నెల 9వ తేదీ నిర్వహించనున్న సార్వత్రిక సమ్మె నేపథ్యంలో సీపీఐ కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీస వేతనం సుప్రీం కోర్టు డైరెక్షన్ ప్రకారం కుటుంబం బతకడానికి రూ.26వేలు ఇవ్వాలనీ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సిఫార్సులు ఎక్కడ అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరా దన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ చేయరాదని డిమాండ్ చేశారు, విశాఖ స్టీల్ ప్లాంట్ రెండు ముక్కలుగా విడదీసి అమ్మాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. 44 చట్టాలన్న కార్మిక హక్కులు వాటిని నాలుగు కోడ్‌లుగా విభజించి అటు కార్మికులకు, ఉద్యోగులకు రక్షణ లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలు చేయాలని క్యాబినెట్లో తీర్మానం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. స్వతంత్ర పోరాటం నుండి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తున్నారని, అందువలన ఉద్యోగులు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికుల ఉద్యోగులు అందరూ సమ్మెలో పాల్గనాలని పిలుపు నిచ్చారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవన నిర్మాణ కార్మికులకందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కిమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీఐటీయూ మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, పి.శివ పార్వతి,పి. భారతి, ఎస్.బాలు, ఎస్. కపారావు, విద్యుత్ రంగం రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు టి.బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి సి.నిర్మల, నాయకులు సి.నాగేశ్వరరావు, ప్రతాప రెడ్డి, నాగేశ్వరావు, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలోని ఎంసిపిఐ కార్యాలయంలో సిటియు కార్మిక సంఘం కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు పి. అబ్రహం లింకన్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 9 వ తారీఖున జరగబోవు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఆరుమల్ల లక్ష్మయ్య, కొమ్ము నాగరాజు, కన్నయ్య, కోటేశ్వరరావు, అన్నమ్మ, సంపూర్ణ, కోటేశ్వరి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా అండర్ -15 చెస్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మాచర్ల

చెస్ క్రీడ విద్యార్థులలో ఏకాగ్రతను పెంచుతుందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. శనివారం స్థానిక బిఎస్సార్ కళ్యాణ్ మండపంలో పల్నాడు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మాచర్లచెన్నకేశవ సహకారంతో పల్నాడు జిల్లా అండర్ -15 చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ సాహెబ్ మాట్లాడుతూ చెస్ ఆడటం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. చిన్నతనం నుంచే చదరంగం నేర్చుకోవడం వల్ల ప్రతి పని మీద ఏకాగ్రత ఉంటుందని, తద్వారా చదువు కూడా సులభతరంగా అర్థం చేసుకోవచ్చు అని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటుగా వారికి నచ్చిన విభాగాల్లో ఆటలు, పాటలు, క్రీడల్లో పాల్గొనడం ద్వారా అనుకున్న గోల్ సాధించగలరన్నారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో మాగ్నస్, మోజెస్ బాలికల విభాగంలో దీక్షిత, మహిత గెలుపొందారు. ఈ నలుగురు ఈనెల 12, 13తేదీ లలో విశాఖపట్నం లో జరిగే అండర్- 15 రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు. పోటీలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 200మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనివర్సల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎ. వీరాంజనేయులు, వాసవి క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ, కార్యదర్శి బత్తుల వీరబ్రహ్మం, కోశాధికారి బచ్చురాజ్ కుమార్, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధివెంకట నాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, చెస్ కోచ్ కిరణ్, జర్నలిస్ట్ పాపారావు వీరాంజనేయులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న మదార్‌సాహెబ్

డంపింగ్ యార్డుగా మారిన రహదారి

ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలోని ఆత్మకూరు బోడు సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కనే చెత్తాచెదారం పడేసి డంపింగ్ యార్డ్ మార్చేశారు. దుర్గి గ్రామంలోని రోడ్లపై, గ్రామంలో ఉన్న చెత్తా చెదారాలను తీసుకువచ్చి గ్రామపంచాయతీ సిబ్బంది ఆత్మకూరు బోడు ప్రక్కన ఉన్న స్థలంలో పడేస్తున్నారు. ప్రతిరోజు ఆ విధంగా పడేయడంతో ప్రధాన రహదారి పక్కనే డంపింగ్ యార్డ్ లాగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. ద్విచక్ర వాహనాలు ఆటోలో వెళ్లే ప్రయాణ దారులు ఆ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కుళ్లిపోయిన కూరగాయలు ఇళ్లల్లో ఉండే చెత్తా చెదారాలు అక్కడే వేయడంతో భరించలేనంత వాసనగా ఉందని వాహనదారులు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకొని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌ను తొలగించి ప్రధాన రహదారి కి దూరంగా వేయాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్త

సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి - పెదకూరపాడు

లేబర్ కోడులను రద్దు చేయాలని, సమస్యలు పరిష్కరించా లని కోరుతూ ఈనెల తొమ్మిదో తేదీన సమ్మె చేయనున్నట్లు వీఆర్ఏల సంఘం (సిఐటియు) తహశీల్దార్ ఎన్ ధనలక్ష్మికి శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు మల్లేశ్వరి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ రెవెన్యూ సహాయ కుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం జీతాలు పెంచడం, సకాలంలో ప్రమోషన్లు ఇవ్వడం, అల్వెన్సులు ఇవ్వాలన్నారు. డిఏని జీతంలో కలపడం, నైట్ డ్యూటీలు, అక్రమ డ్యూటీలు రద్దు చేయాలి. రీసర్వేలకు టీఏ, డీఏలు ఇవ్వాలి. వీఆర్వో అటెండర్ రికార్డ్ అసిస్టెంట్ డ్రైవర్ కంప్యూటర్ ఆపరేటివ్ ఖాళీ పోస్టులు భర్తీలో అర్హులైన వీఆర్ఏ లను నియ మించాలి. నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలి. ప్రమాదంలో మరణించిన విఆర్ఓ కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏలు కాసిం, రామకృష్ణ ఇంకా పలువురు పాల్గొన్నారు.



ధనలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏలు



విద్యుత్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సీఈ రవీంద్రారెడ్డి

విద్యుత్ ఉత్పత్తిలో జెన్కో రికార్డు

హైడెల్ సీఈ రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలుకు వెళ్లకుండానే డిమాండ్‌కు తగ్గట్లుగా ఏపీ జెన్కో విద్యుత్తును తయారు చేస్తుందని అందుకు అంకితభావంతో పనిచేసే ఉద్యోగులే కారణమని విద్యుత్ సౌదా హైడల్ (సివిల్) సీఈ రవీంద్రారెడ్డి అన్నారు. సీఈగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మండలంలోని సత్రశాల వద్ద నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టును శనివారం దర్శించి ప్రాజెక్టులోనే పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 31 నాటికి 78 ఎం.యుల విద్యుత్తు తయారు చేయాల్సి ఉండగా డిసెంబర్ నాటికే టార్గెట్ అధికమించి 92.4279 ఎంయుల కరెంటును తయారుచేసి రికార్డు సష్టించారని ఆయన కొనియాడారు ఎగువన ఉన్న రిజర్వాయర్లో జలకళ కనిపిస్తుందని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఇంజనీర్లను సూచించారు 20 రేడియేల్ క్రస్ట్ గేట్లు, పవర్ హౌస్, రెండు యూనిట్లను పరిశీలించారు అలాగే 100 ఎకరాల్లో 100 కోట్లతో చేపట్టబోయే సోలార్ పవర్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించి త్వరలో పనులుప్రారంభించే అవకాశం ఉందని సూచన ప్రాయంగా పేర్కొన్నారు ఆయన వెంట విద్యుత్ సౌదా ఈఈ కష్ణారెడ్డి,ప్రాజెక్టు ఎస్సీఈ వెంకటరమణ,జిఎం శ్రీని వాసు ఈఈ సుబ్రహ్మణ్యం ఏడిఈ రత్తయ్య సిబ్బంది ఉన్నారు

వైసిపి మండల అధ్యక్షులుగా నర్సిరెడ్డి

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండల వైసిపి మండల నూతన అధ్యక్షులుగా అన్నపురెడ్డి నర్సిరెడ్డి ఎంపికయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడా గ్రూపు రాజకీయాలకు తావివ్వనంటు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కూడా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తారంటూ తెలిపారు. మండ లంలో జరిగే కార్యక్రమానికి ప్రతి కార్యకర్త హాజరై ప్రతి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

స్మార్ట్ మీటర్లను బిగించటానికి వస్తే ప్రతిఘటించండి

ప్రజాశక్తి - పెదకాకాని

స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే ప్రతిఘటించాలని సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దుబాటు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలకు మోయలేని భారాన్ని వేస్తుందన్నారు. విద్యుత్ ఆదానీ సంస్థలకు అప్పచెప్పే ప్రయత్నంలో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు మొబైల్ ప్రీపెయిడ్ బిల్లు ఎలా అయితే చెల్లిస్తామో అలానే వీటికి ముందుగానే చెల్లింపులు చేయాల్సిన



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు

పరిస్థితి నెలకొంటుంది అన్నారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండే సమయంలో నాణ్యమైన విద్యుత్ పేరుతో అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంటుంది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నుండి విద్యుత్ సంస్థలను ఆదాని కంపెనీలకు అప్ప చెప్పడానికి ఇప్పటికే తెర వెనుక కుట్రలు జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటితే ప్రభుత్వ పథకాలను నిలిపివేసే ఈ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగాన్ని పెంచి సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండా చేయబోతుందన్నారు. కరెంటు చార్జీల వల్ల లక్షల మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను అందించే భాగంగా ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేసిన ఈ ప్రభుత్వం పాత సర్వేలను చూపించి రేషన్ కార్డులలో మార్పు,చేర్పులకు అవకాశం కల్పించడం లేదన్నారు. ప్రజల సమస్యలపై ఈనెల 9వ తదీన జరిగే సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు బురదగుంట సాంబయ్య, సంకురి నీలాంబరం, బి.బాబు రావు, కె.రాఘవయ్య, కె.సత్యనారాయణ, చిట్టి రాజ్యలక్ష్మి, ఆముదాల నాగేశ్వరావు, షేక్ మరీంబి, పూర్ణకంటి నాగమణి, ఎన్.రహేళమ్మ, షేక్.రహీం పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

214వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 214 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఈదులమూడి సారమ్మ, తుపాకుల దుర్గాభవాని, వై.రమాదేవి, ఎం.శివకుమారి, షేక్ ఇమాంబీ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులుకే స్టీవెన్, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ కష్టార్జితం అడుగుతున్నారు తప్ప బిక్ష అడగడం లేదని చెప్పారు. ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండెపూడి ఆశీర్వాదం, బి.సూర్యప్రకాశరావు, వై.సాంబశివరావు, ఎం.గురవయ్య, బి.అంకయ్య, కోటేశ్వరావు, పిచ్చయ్య, ఎం.సాంబశివరావు, రావూరి ఇజ్రాయిల్, సందం దేవరాజు, ఇస్మాయిల్, షేక్ సుభాని, వి.గంగాధర్, తుపాకుల నాగేశ్వరరావు, షేక్ ఆసిఫ్ మరియు మహిళలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఈనెల తొమ్మిదో తేదీన జరిగే అఖిలభారత సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ జిల్లా సహకార బ్యాంకులు, గర్ల్స్ హై స్కూల్ బాయ్స్ హైస్కూల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కనీస వేతనాలు, అమలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు స్మార్ట్ మీటర్లు బిగించటాన్ని ఆపాలని విద్యుత్ చార్జీలు తగ్గించాలని తదితర డిమాండ్లతో జులై 9న దేశవ్యాప్తంగా కేంద్ర, కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కోరారు. రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, అంగన్ వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన,



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గ్రామపంచాయితీ, కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్.యోగేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

కెఎల్‌యులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ యూనివర్శిటీలో పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. 2001-2005లో చదువుకున్న చదువు కున్న విద్యార్థు లంతా సరిగ్గా 20 ఏళ్ల తరువాత తమ స్నేహితులను కలుసుకుని ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. కెఎల్ యూనివర్శిటీ పూర్వ విద్యార్ధుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్.శ్రీకావ్య అద్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ ఇడి ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య, కోకన్వనర్ కె.సోని లు పూర్వ విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని



సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బా రావు, పూర్వ విద్యార్ధుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్. శ్రీకావ్య మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ ప్రసాద్, ఈసిఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

కార్మికుల హక్కులను కలరాసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడి దారులకు అనుగుణంగా నాలుగు కోడ్‌లను తెచ్చారన్నారు.దీనితో కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు కోల్పోతున్నారు అన్నారు. 8 గంటల పని దినాలు 12 గంటలు చేయాలని చూస్తుందని కేంద్ర



మాట్లాడుతున్న పాశం రామారావు

చర్యలకు మద్దతుగా సీఎం చంద్రబాబు 12 గంటల పని చేయాలని జీవోను తెచ్చారన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెబుతుంటే స్కీమ్ వర్కర్లకు 10 నుండి 12 వేల రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనీస మద్దతు దర్శనం తేవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 200 రోజుల పని దినాలు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ ఆపాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములను ధర దత్తం చేసే చర్యల్ని కట్టి పెట్టాలన్నారు. రాజధాని పేరుతో గతంలో 33,700 ఎకరాలు తీసుకున్న ప్రభుత్వం వారికి సరైన పరిహారం చెల్లించకుండా రెండో విడత భూ సమీకరణ పేరుతో 44 వేల ఎకరాలు తీసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో బురదగుంట సాంబయ్య, సంకురి నీలాంబరం, బి.బాబురావు, కె.రాఘవయ్య పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లు వద్దని ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రజల సొమ్ము ఆదానికి దోచిపెట్టడానికి తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్లు వద్దంటూ శనివారం ముగ్గు రోడ్‌లో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ నాయకులు దర్శన విజయబాబు మాట్లాడుతూ ఇప్పటికే ట్రూ అఫ్ చార్జీల పేరుతో ప్రజలు భరించలేని విధంగా కరెంట్ చార్జీలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతామని చేసిన వాగ్దానం కూటమి ప్రభుత్వం తప్పిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరు తో వేలాది కోట్ల రూపాయలు కాజేయటానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు వద్దని, ఆదాని మీటర్లు వద్దు వద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జి గోపమ్మ, లాజర్, జా ర్జి, అనిల్, శ్యాం, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రావు భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం అభిమాని వెంకట్రావు మృతి

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కేఎల్ రావు కాలనీకి చెందిన సిపిఎం అభిమాని చేబ్రోలు వెంకట్రావు (78) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కేఎల్ రావు కాలనీ నిర్మాణ సమయం నుండి సిపిఎం నాయకులు తో కలిసి వెంకట్రావు పని చేశారు. పేదలకు గూడు ఏర్పాటు చేసే దాంట్లో ముందు పీఠిన ఉన్నారు. వెంకట్రావు మఅతదేహంపై సిపిఎం పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు జన్న శివ శంకరా వ్, దొంత రెడ్డి వెంకట్ రెడ్డి ఉంచారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కె.మేరీ, వి.శామియేలు, కాజా లక్ష్మీ ప్రసాద్, ఎల్.సత్యం, గోపిరెడ్డి నివాళులర్పించారు.



లోక్ అదాలత్‌లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి కుముదిని

రాజీ మార్గమే రాజ మార్గం..

ప్రజాశక్తి - మంగళగిరి

రాజీ మార్గమే రాజ మార్గమని మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి ఎం.కుముదిని అన్నారు. శనివారం మంగళగిరి కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. న్యాయమూర్తి కుముదిని మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ పడిన కక్షి దారులు విజేత లేనని అన్నారు. ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె.సురేష్ బాబు మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల ద్వారా సమయం డబ్బు ఆదా అవుతుందన్నారు. అడిషనల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం సివిల్ (జూనియర్ డివిజన్) ఎం.ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ హైకోర్టు జిల్లా కోర్టుల వారి ఆదేశాల మేరకు జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్‌లను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటే డబ్బు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో మంగళగిరి బార్ అసోసియేషన్ ప్రతినిధులు న్యాయవాదులు వివిధ బ్యాంకుల అధికారులు మంగళగిరి తాడేపల్లి తాడికొండ తుళ్లూరు పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు.సత్తెనపల్లి పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదికలో సిఎం సహాయ నిధి నుంచి 31 మంది బాధితులకు మంజూరైన రూ. 31లక్షల వెయ్యి 938ల చెక్కులను శనివారం అందజేశారు. సత్తెనపల్లి పట్టణంలోని స్టేషన్ రోడ్‌లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండోర్ స్టేడియంను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పరిశీలించారు. అనంతరం 20 వార్డులో జరిగిన సూపర్ పాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.


బకాయి సర్వీసులు తనిఖీ చేస్తున్న ఏడిఈ వెంకటేశ్వర రెడ్డి

విద్యుత్ బకాయి సర్వీసులు తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఎ ముప్పాళ్ళ, ఈపూరు, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్తు కేంద్రాల పరిధిలోని గ్రామాలలో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలపై ఏడిఈ బి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు ఏఈ ఎస్ గాంధీ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 425 విద్యుత్ సర్వీసులకు సంబంధించి రూ.25లక్షలు బకాయి ఉందని విద్యుత్ శాఖ సిబ్బందితో ఆయా సర్వీసులను తనిఖీ చేసి విద్యుత్ బకాయిలు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్‌ను తొలగించామన్నారు. మొత్తంగా రూ.3.64 లక్షలు వసూలు అయినట్లు ఏఈ తెలిపారు.



కమలారామ్ దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల 'ఆత్మీయసమ్మేళనం'

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ఫర్టిలైజర్స్ అసోసియేషన్ హాల్లో 50 సంవత్సరాల తర్వాత కలిసిన చిన్ననాటి మిత్రులందరూ.. ఒకరినొకరు స్నేహంగా.. ప్రేమగా.. ఆప్యాయతగా పలకరించుకున్నారు. అమ్మిరెడ్డి అంజిరెడ్డి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో.. కమలారామ్ తన మిత్రులను అందరికీ పరిచయం చేశారు. ఎన్నో మధురానుభూతులను పంచుకున్నారు. తర్వాత స్నేహితులందరూ కలిసి కవి, రచయిత అయిన కమలారామ్‌ని సత్కరించారు. ఎన్. నాగేశ్వరరావు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డి.రాధాకృష్ణ, డాక్టర్ జీవి రమణ, కె యోగేశ్వం ´రావు, కె కృష్ణారెడ్డి, సిహెచ్ నాగేశ్వరరావు, ఏ.వెంకట్రావు, వి.వి.రమణరావు, విశ్వేశ్వరరావు, సత్యవాణి, పరిశుద్ధరావు, చలపతి, కే.కోటయ్య, ఉపేంద్ర, టి.సుబ్బారావు, జి.సుబ్రహ్మ ణ్యం, విశ్వనాథశాస్త్రి, జి.చంద్రశేఖర్, సైషా వలి పాల్గొన్నారు.

10న 2వ విడత మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ నెల 10న పండగ వాతావరణంలో 2వ విడత మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. గతంలో కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పరిమితమైన ఈ సమావేశం ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలను సైతం భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.తనతో సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వార్డు మెంబర్ దాకా ప్రజా ప్రతినిధుల నుంచి అన్ని స్థాయిల ప్రభుత్వ అధికారులు ఏదో ఒక పాఠశాల నుంచి మెగా పేరెంట్-టీచర్స్ సమావేశంలో పాల్గొననున్నట్లు వివరించారు. విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రికల ద్వారా తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, ప్రజా ప్రతినిధులను, అధికారులను అందరు ఆహ్వానితులను ఆహ్వానించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సన్నద్ధమవ్వాలని సమావేశం నిర్వహణపై విధివిధానాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

గ్రీన్ పాస్ పోర్ట్: ఏక్ పేడ్ మాకే నామ్ :

4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో ఇంటి పరిసరాలలో కానీ పాఠశాలకు వెళ్లే మార్గంలో కానీ నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఆ మొక్కకు సంబంధించి వారికి గ్రీన్ పాస్పోర్ట్ అందజేయబడుతుందన్నారు. అందులో ఆ మొక్క వివరాలు మొక్క ఎదుగుదలపై ఎప్పటికప్పుడు గ్రీన్ పాయింట్లను యాడ్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

చుక్కల భముల సమస్యను త్వరితగతిన పరిష్కరించండి

అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న 22ఏ లిస్టులో పడిన భూములను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ పి అరుణ్ బాబు స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారి పరిధిలోని 22 ఏ లిస్ట్ లో పడిన భూములు, గత కొన్నేళ్లుగా రైతులు సమస్యలు పరిష్కారం కానీ భూములు అన్నింటిని పరిశీలించి,ఆయా పరిధిలో పనిచేస్తున్న రెవిన్యూ అధికారులు సమస్య పరిష్కరించాలన్నారు. పల్నాడు జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లకు సంబంధించి 22 ఏ లిస్టులోని భూములు ఎవరెవరికి చెందినది, వారికి ఎలా సంక్రమించింది కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములను సరైన ఆధారాలు చూపిస్తే అలాంటి వాటిని వెంటనే తీసుకొని, ఆయా భూములను వారి వారి రైతులకు, అర్హత కలిగిన వారికి 22 ఏ నుండి తొలగించాలని ఆదేశించారు. ఆయా భూములకు సంబంధించి అధికారులు లబ్ధిదారుల వద్ద నుంచి సేకరించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డిఆర్ఓ మురళి, కలెక్టరేట్ రెవిన్యూ సూపరిండెంట్ నాగిరెడ్డి, నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల ఆర్డీఓలు కె.మధులత, రమణ కాంత్ రెడ్డి, మురళీకృష్ణ వారి పరిధిలోని తహశీల్దార్లు హాజరయ్యారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం నిబద్ధతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - వినుకొండ

నందమూరి తారకరామారావు ఆదర్శాలను గుర్తు చేసుకొని, పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దురదష్టం నమ్ముకుని రాష్ట్ర అభివద్ధి కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన వినకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశానికి చీఫ్ విప్ జీవి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని తెలిపారు. ప్రతి కార్యకర్త నాయకుడు నవోత్సాహంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం సేవలందించిన నాయకులకు ప్రత్యేక స్థానం ఉంటుందని, లభించిన పదవి గౌరవంగా స్వీకరించి పార్టీని బలపరిచే విధంగా నిస్వార్ధంగా పనిచేయాలని సూచించారు. పదవులు కేవలం గౌరవం కాదని, అవి బాధ్యత ల గుర్తింపు అని సూచించారు. కార్య క్రమంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - వినుకొండ

పేదరిక నిర్మూలనే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు కోరారు. స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ని అగ్రస్థానంలో నింపడమే సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ లక్ష్యమని తెలిపారు. ధనవంతులు పేదలను దత్తత్తు తీసుకోవడం వలన పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. సమావేశానికి చీఫ్ విప్ జీవి సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, జిడిసిసి చైర్మన్ మల్లికార్జునరావు, కూటమినాయకులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో 13,285 బంగారు కుటుంబాలను గుర్తించామని, పి4 కార్యక్రమంలో భాగంగా వారిని ఆర్థికంగా ఎలా బలోపేతం చేయాలో అవకాశాలను నియోజకవర్గ స్థాయి అధికారులు, పలు పరిశ్రమల ఉన్నతాధికారులు పరిశీలన చేయాలని ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక కెసిపి గెస్టు హౌస్‌లో నియోజవర్గంలో అధికారులతో సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా అధికారులు పని చేయాల న్నారు. సమావేశంలో ఐదు మండలాల ఎంపిడఓలు, వ్యవసాయం శాఖ, మత్స్య శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తొలి అడుగు ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ఎంఎల్ఎ జూలకంటి బ్రహ్మనందరెడ్డి పట్టణంలోని 18, 19, 20 వార్డుల్లో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులోని మహిళలు డ్రైయినేజి సమస్య, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన మదార్ సాహెబ్, వై కేశవరెడ్డి, మద్దిగపు వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ల చందు, శ్రీను, టిడిపి నాయ కులు మాచర్ల వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ధ్యేయమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. కన్నెగండ్ల గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు బెల్లంకొండ రాంగోపాల్రావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, షేక్ ముంతాజ్, సుజాత, కల్పన ఇంకా పలువురు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2:0 శిక్షణా కార్యక్రమం

డిపిఓ నాగేశ్వర నాయక్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామాల అభివృద్ధిపై మండల పరిషత్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిపిఓ ఎస్.వి నాగేశ్వర నాయక్ సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి వివి నాగేశ్వర నాయక్, డివిజనల్ పంచాయతీ అధికారి నరసరావుపేట వివిఎం. లక్ష్మణరావు ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో ఆయా పనులు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పల్నాడు జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పల్నాడు జిల్లాలోని 28 మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, పంచాయితీ కార్యదర్శు లకు,డిజిటల్ అసిస్టెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు పంచాయితీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఎల్‌పిఎం టిలుగా నాగానంద్, ఈటిసి రామకృష్ణ, డివిజనల్ లెవెల్ కోఆర్డినేటర్ ఎస్.కె అహ్మద్ పాల్గొన్నారు.

రామ్ విలాస్ పాశ్వాన్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారత రాజకీయాల్లో రామ్ విలాస్ పాశ్వాన్ చెరగని ముద్రవేసుకున్నారని లోక్‌జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అన్నారు.సత్తెనపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో పద్మభూషణ్ రామ్ విలాస్ పాశ్వాన్ 79వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. పాశ్వాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ న్యాయ శాస్త్రం చదివిన ఈయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో వచ్చి ఎనిమిది సార్లు లోక్‌సభకు, ఒకసారి రాజ్యసభకు ఎంపికైయ్యారని తెలిపారు. ఆరుగురు ప్రధాన మంత్రుల వద్ద పలు శాఖలకు మంత్రిగా పనిచేసి ఆ శాఖలకు వన్నె తెచ్చారని కొనియాడారు. అనంతరం పరివర్తనఆశ్రమ పాఠశాల్లో అన్న సంతర్పణ, మొల్లమాంబ వృద్ధాశ్రమంలో ఉదయం అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కారుమంచి గంగరాజు, షేక్ షరీఫ్, సుభాని, నలబోలు సత్యనారాయణ, మహంకాళి వెంకటరావు, రత్తయ్య, కంభంపాటి ఆశీర్వాదం పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న పర్సన్ ఇన్‌చార్జి నరసయ్య

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి సిబ్బంది కలిసికట్టుగా కషి చేయాలని పాకాలపాడు పిఎసిఎస్ పర్సన్ ఇంచార్జ్ ఎం నరసయ్య అన్నారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ ఆవరణలో పర్సన్ ఇంచార్జి నరసయ్య సహకార శాఖ శాఖ జెండాని ఆవిష్కరించారు. అనంతరం సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటారు. సొసైటీ కార్యదర్శి అన్నదాసు సాయిబాబు సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 30 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలో లోక్ అదాలత్ 30 కేసుల పరిష్కారానికి మాచర్ల మున్సిపల్ సివిల్ కోర్టుకు కక్షిదారులను పంపినట్లు ఎస్ఐ సుధీర్ కుమార్ శనివారం విలేకరులకు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి తెలిపారని అన్నారు. ప్రతి కేసు సామరస్య ధోరణిలో రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలనిఎస్ఐ సూచించారు. 30 కేసులు పరిష్కారం అయ్యాయని ఆయన తెలిపారు.

సదరన్ గడువు పొడిగించాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

సదరన్ గడువు చేసుకొనుటకు సర్వర్ సమస్యతో ఉదయం నుంచి ఇప్పటివరకు సర్వర్ మోరాయించటంతో వికలాంగులు దరఖాస్తు చేయడానికి గడువు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు కోరారు. మీసేవ కేంద్రం వద్ద శనివారం అనేకమంది వికలాంగులు ఉదయం నుంచి పడిగాపులు పడుతున్నారని ప్రభుత్వం సర్వర్ సమస్యలు ఉన్న ఇంతవరకు స్పందించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వర్ మొరాయించటంతో వారు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. శనివారంతో ముగియటంతో సదరన్ స్లాట్ గడువును పొడిగించాలని పిల్లలమర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ ఎం.ఎస్.ఎస్. భార్య శేషారత్నం కన్నుమూత



ప్రజాశక్తి - మంగళగిరి

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు సతీమణి మాదల శేషారత్నం (80) శనివారం కన్నుమూశారు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన డాక్టర్ ఎంఎస్ఎస్ సతీమణిగా, మంగళగిరి నియోజకవర్గ ప్రజల ప్రేమను పొందిన మాదాల రాజేంద్ర, రవీంద్ర మాతృమూర్తిగా శేషారత్నం ప్రజల ఆదరాభిమానాన్ని పొందారు. ఆమె మృతికి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

పోస్టల్ అధికారులకు పురస్కారాలు



పురస్కారాలు పొందిన ఉద్యోగులు

ప్రజాశక్తి - గుంటూరు

విజయవాడలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రాంతీయ పాస్‌పోర్ట్ సేవా దివస్ వేడుకల్లో గుంటూరు విభాగానికి చెందిన పోస్టల్ ఉద్యోగులు ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు డివిజన్‌కు చెందిన పోస్టాఫీసుల సూపరింటెండెంట్ యు.ఎల్లమందయ్యకు 'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్' పురస్కారం, పౌరసేవల కార్యనిర్వాహకులు పి.కరిముల్లాఖాన్‌కు 'సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్' పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారాలను విజయవాడ డివిజనల్ రేల్వే మేనేజర్ నరేంద్రపాటిల్, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శివహర్ష చేతులమీదుగా అందజేశారు.

యుజిసి ముసాయిదా డ్రాఫ్ట్‌ను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

యూజీసీ ముసాయిదా డ్రాఫ్ట్‌ను వ్యతిరేకించాలనీ పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ కోరారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ గంగాధర్ రావుకి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సవరణ చేసిన యుజిసి డ్రాఫ్ట్ వలన రాష్ట్ర ప్రభుత్వాల ఫెడరల్ హక్కులకు భంగం వాటిల్లుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహర్షి, సహాయ కార్యదర్శిలు రాజేష్, నాని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మానస, ప్రసన్న పాల్గొన్నారు.

ముఠా కార్మికుడికి తీవ్ర అస్వస్థత

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక చెన్నకేశవ నగర్‌కు చెందిన ముఠా కార్మికుడు పిట్టల శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించటంతో అతన్ని అత్యవసరంగా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు శనివారం తరలించారు. సేకరించిన వివరాల ప్రకారం బాధితుడు ప్రైవేట్ పసుపు వాణిజ్య సంస్థలో ముఠా కార్మికుడిగా పని చేస్తున్నాడు. రైలు పెట్టలోని బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉన్న రైల్వే శాఖ వారి గోడపై కూర్చుని ఉండగా శనివారం అకస్మాత్తుగా క్రింది పడిపోయాడు. దీంతో అతనిని తెనాలి 108 వాహనంలో తెనాలి ఆసుపత్రికి తరలించారు. అతని కాళ్లు చేతులలో కదలిక లేదని పరిస్థితి ప్రమాదకరంగా ఉందని 108 సిబ్బంది తెలియజేశారు.

ఆశాలపై పని భారాన్ని తగ్గించాలి : సిఐటియు



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఎం.బాలాజీ

ప్రజాశక్తి - మంగళగిరి

ఆశ వర్కర్లపై పనిభారాన్ని తగ్గించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ డిమాండ్ చేశారు. స్థానిక కొప్పురావు కాలనీ పిహెచ్‌సిలో పని చేస్తున్న ఆశ వర్కర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ ఈనెల ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. ఆశ వర్కర్లకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని అంతేకాకుండా ఆశాలపై పని భారం అధికంగా పెరుగుతుందని అదనపు పని భారాన్ని తగ్గించాలని, జనాభా ప్రాతిపదికన ప్రతి వెయ్యి మందికి ఒక ఆశా వర్కర్ చొప్పున కొత్త నియామకాలు చేపట్టాలని కోరారు. ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కుప్పురావు కాలనీ పిహెచ్‌సి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక అమరావతి కాలనీ గృహ యజమానుల సంక్షేమ సంఘం, యునెస్కో క్లబ్ అఫ్ అమరావతి సీమ సంయుక్త అధ్వర్యంలో శనివారం 32వ వార్డు ఇందిరానగర్ కాలనీ మున్సిపల్ స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మండల తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయ మన్నారు. సంఘం అధ్యక్షులు గుమ్మడి నారాయణరావు మాట్లాడుతూ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో కూడా విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాదికారి వి జయంత్ బాబు , వార్డు కౌన్సిలర్స్ మట్లపూడి సంధ్య రాణి, కొమరాబత్తుని జయపాల్, ఎం.రాజేశ్వరరావు, బాబు రావు, రాంమ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు, నన్నే సాహెబు, అప్పా రావు పాల్గొన్నారు.

పింఛన్లు, ఆధార్ మార్పులు, చేర్పుల్లో సమస్యలు వస్తున్నాయి..



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కూటమి నాల్గవ రోజు స్థానిక మారీసుపేట 20, 21 వార్డుల్లో ఇంటింటి తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. నిత్యాన్నదాన కార్యక్రమాలను కొంతమంది అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. పింఛన్లు, ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులపై సమస్యలు వస్తున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న సర్పంచ్

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ పచ్చిగండ్ల వినితరాణి కోరారు. శనివారం చేబ్రోలు పంచాయతీ సర్పంచి పశ్చిమ లలితారాణి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. సభలో స్థానిక ప్రభుత్వ విధానంలో నిర్వహించాల్సిన 29 అంశాలకు సంబంధించి శాఖల వారీగా సమీక్షించి చర్చించారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఇతర అభివృద్ధి శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకుని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి పట్టణంలోని గండాలయ పేట వద్దగల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లను పగలగొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంగాల మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి ఎ.ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, సిపిఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వర రావు, జవ్వాది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

కార్పొరేట్ ప్రయోజనాల కోసమే విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి ముసునూర్ సుహాస్ విమర్శించారు. సిపిఐ రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం తాడేపల్లి నులకపేట విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, షేక్ బాషా, షేక్ కాశీం,శీలం శ్యామ్,లక్షణ్,అనిల్, చిన్న, రాజా, ప్రసాద్, ప్రేమ్ కుమార్, ప్రసన్న కుమార్, ప్రశాంత్ రాజు, వెంకటేశ్వరరావు, బోసు బాబు, సిహెచ్ శ్రీను, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు అన్నారు. మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల విస్తృతస్థాయి సమావేశం తుళ్లూరు సిఐటియు కార్యాలయంలో శనివారం జరిగింది. భాగ్యరాజు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారని, వెంటనే కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల చేత ప్రభుత్వం ఎట్టి చాకిరీ చేయిస్తుందని, వారి జీతాలు మాత్రం పెంచడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని అన్నారు. కార్యక్రమంలో సునీత తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ, సచివాలయ హౌస్ కీపింగ్ కార్మికుల సమావేశం

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శనివారం మల్కాపురం సెంటర్‌లో అసెంబ్లీ, సచివాలయ హౌస్ కీపింగ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం గ్రేస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు జరపాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని, ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ, సచివాలయంలో పనిచేస్తున్నటువంటి హౌస్ కీపింగ్ వర్కర్స్ కు వేతనాలు పెంచకపోతే దశలవారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు శ్రీలత, బుజ్జి, శాంతకుమారి,చిన్ని ,సుజాత, బాలకఅష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడికి సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న భవన నిర్మాణ కార్మికుడు బత్తుల వెంకటేశ్వర్లు (50) కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతు శనివారం మృతి చెందాడు. ఆయనకి కుమారుడు, కుమార్తె ఉన్నారు వెంకటేశ్వర్లుభౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ సందర్శించి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు బి.బాబురావు,కె.సత్యనారాయణ, ఎస్.నీలాంబరం, బి.సాంబయ్య పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - తెనాలి

ఇటీవల నూతనంగా ఎన్నికైన రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం శనివారం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్ హోటల్ లో నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షులుగా నల్లూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా గుమ్మడి వెంకట నారాయణ, ట్రెజరర్‌గా వెంపటి హరిప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ ఉదయ్ సుదీర్ పిలాని నూతన కార్యవర్గాన్ని అభినం దించారు. కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్ , అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు ఈదర శ్రీనివాసరావు, దేవయజనం మురళీకృష్ణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ప్రిన్సిపాల్

అధ్యాపకులు ఉత్తమ శిక్షణ ఇవ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు

ప్రపంచ ఆవిష్కరణల సూచీలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా విద్యార్థులకు ఉత్తమ శిక్షణను అందించటానికి అధ్యాపకులు సిద్ధంగా ఉండాలని కర్ణాటక, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అసోసియేట్ ప్రొఫెసర్ వాధ్వాని ఫౌండేషన్ గ్లోబల్ జ్యూరీ మెంబెర్ డాక్టర్ కె.ఆర్.సుప్రభా అన్నారు. చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో మూడు జులపాటు నిర్వహించిన ఐడియా, డిజైన్, ఎంట్రపెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ శనివారం ముగిసింది. కార్యక్రమంలో డిజైన్ థింకింగ్, కస్టమర్ సెగ్మెంటేషన్, యూనిక్ వ్యాల్యూ ప్రపోజిషన్, లీన్ కాన్వాస్, ప్రొటోటైప్ నుంచి ఎంవిపి వరకూ ఆర్థిక విద్య, ఆదాయ నమూనాలు, బౌద్ధిక ఆస్తిహక్కులు తదితర అంశాలపై చర్చించారు. ఈ శిక్షణకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాస రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు సాగర్‌లో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పర్యటన

ప్రజాశక - విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ విజయపూరి సౌత్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు, భూమి పూజ నిమిత్తం ఆదివారం నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు రానున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఏపీఆర్జేసీ కళాశాలలో ఐదు కోట్ల నిధులతో నిర్మించనున్న నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎత్తిపోతలలోని కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత రంగనాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటలకు ఏడో మైలు గ్రామంలో సుపరిపాలన తొలిడుగు కార్యక్రమంలో పాల్గొంటారని మధ్యాహ్నం 12 గంటలకు తాళ్లపల్లి, భైరవుని పాడు గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమాలు పాల్గంటారని తెలిపారు ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథుల

చలపతిలో హ్యాక్‌ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి, శాప్ నెక్ట్స్ గ్రిడ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నేషనల్ లెవల్ హ్యాక్‌ఫెస్ట్' శనివారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా గ్రిడ్ టెక్నాలజీస్ సిఇఒ కె.దర్శన్, అయాన్ ఇండియా సిటియు అనూప్ భార్గవ పాల్గని ప్రస్తుత సాంకేతి రంగంలో శాప్ టెక్నాలజీ ఆవశ్యకతను వివరించారు. అలాగే హ్యాక్ ఫెస్ట్ మొదటి రౌండ్‌లో ఉత్తీర్ణులై సెకండ్ రౌండ్‌కు హాజరైన 55 బృందాలను జ్యూరీ మెంబర్స్ సమక్షంలో ప్రదర్శింపచేసి ఉత్తమ ప్రతిభ చూపిన పది బృందాలను మూడవ రౌండ్‌కు ఎంపిక చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను, సమస్య పరిష్కారాలను ఉపయోగించి వినూత్న అప్లికేషన్స్, ప్రాజెక్టులను అభివృద్ధి చేసి, సాంకేతిక పోటీ ప్రపంచంలో సాంకేతికతకు అనుగుణంగా తమ ప్రతిభను చాటాలని అన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ తనిఖీలతో విల.. విల..

బెంబేలెత్తుతున్న వర్సిటీ ఉద్యోగులు, అధ్యాపకులు


ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విజిలెన్స్ తనిఖీలు విస్తృతంగా జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం నుండి ప్రారంభమైన విజిలెన్స్ పరిశీలన కొనసాగుతున్నది. శుక్రవారం నాగార్జున యూనివర్సిటీలో మరో మారు అధికారులను విజిలెన్స్ అధికారులు విచారించినట్లు సమాచారం. మరో వారం రోజులు పాటు ఈ విచారణ జరగనున్నట్లు సమాచారం. నిబంధనలకు పాతర వేసి... అందినంత దండుకోవడమే ఎజెండాగా వ్యవహరించిన కొందరు ఆచార్యులు విజిలెన్స్ తనిఖీలలో విలవిలలాడుతున్నారు. సత్యమేవ జయతే అని బోధించాల్సిన అయ్యవార్లు... ధనమే లోకం గా విద్యను అంగట్లో సరుకు గా అమ్మిన అయ్యవార్లు విజిలెన్స్ దాడులతో బెంబేలెత్తుతున్నారు. 2019-24 మధ్య కాలంలో వర్సిటీ పై ఆరోపణలు రాగ వాటిపై విజిలెన్స్ అధికారులు బుధవారం నుంచి విచారణ జరుపుతున్నారు. కొన్ని విభాగాలలో అవకతవకలను గుర్తించడమే కాకుండా కొందరు ఆచార్యులు అక్రమాలపై సమాచారం సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో అన్ని తానై వ్యవహరించిన ఒక అధ్యాపకుని అక్రమార్జన పై దష్టి సారించినట్లు బోగట్ట. సదరు ఆచార్యుడు విద్యను దూరం చేసి అవినీతిని అందలమెక్కించి కొని కొనుగోలు చేసిన ఆస్తులు పై కూడా అధికారులు దష్టి సారించినట్లు వర్సిటీ లో ఉద్యోగుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అధిక మొత్తంలో కొనుగోలు చేసిన బంగారం, బంగ్లా, విల్లా లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసినట్లు వినికిడి. బెంగళూరు హైదరాబాదు గుంటూరు తదితర ప్రాంతాలలో బినామీ పేర్లతో ఆస్తులు కొనుగోలు చేశారన్న ఆరోపణలు గతంలోనే వినిపించాయి. అవినీతి రాజుగా విరసిల్లిన అయ్యవారు... అవినీతిలో నాడు అగ్రస్థానంలో నిలిచారనీ వర్సిటీ లోని కొన్ని వర్గాలే చెబుతాయి. ప్రయోగ పరీక్షలకి ఒక రేటు... పున్ణ మూల్యాంకణానికి మరొక రేటు.. నకిలీ అడ్వాన్స్ బిల్లులతో మరొక ఆచార్యుడు అవకతవకలపై కూడా విజిలెన్స్ అధికారులు ఆరాధిస్తున్నట్లు సమాచారం.



కళాశాలల గుర్తింపు లపై కూడా ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ తనిఖీలలో వర్సిలో కొందరు మహిళా ఆచార్యులపై , కొందరు అధికార పాత్రపై కూడా దష్టి సారించినట్లు సమాచారం. విజిలెన్స్ అధికారుల తనిఖీలతో ప్రస్తుత అధికారులు కొన్ని రకాల వివరణలు అందించాల్సి వస్తుంది. దీంతో కొందరు అధికారులు టెన్షన్ పడుతున్నట్లు సమాచారం. పరీక్షలు నిర్వహించకుండా లక్షలు వసూలు చేసి ఒక కోర్సులో ప్రయోగ పరీక్షలు జరిపించడం.... మూల్యాంకనం తీరు తనిఖీ బందాల వసూళ్లు గత కొన్ని సంవత్సరాలుగా పరిశీలకుల వసూళ్ల వివరాలను అడుగుతున్నట్లు వస్తి ఉద్యోగులు చర్చించుకుం టున్నారు. మరో వారం రోజులు పాటు సాగే విచారణలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఏ స్థాయిలో పరాకాష్టకు చేరిందో బహిరంగం కానున్నదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన



బాధితులకు పరిహారం చెక్కులను బాధితులకు అందచేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

- 3 కేసుల్లో రూ.3.2 కోట్ల నష్ట పరిహారం అందజేత
- 58 బ్యాంకు కేసుల్లో రైతులకు భారీ ఊరట
- మొత్తం 12747 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన వచ్చిందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సయ్యద్ జియావుద్దీన్ తెలిపారు. మొత్తం 12747 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 1077 సివిల్ కేసులు ఉన్నాయని తెలిపారు. జాతీయ న్యాయ చరిత్రలోనే ఇది ఒక్క మైలు రాయి అన్నారు. వాహన ప్రమాదాలకు సంబంధించి దాఖలైన 3పెద్ద కేసులలో నష్ట పరిహారం కింద రూ.3.20 కోట్లు బీమా కంపెనీలు చెల్లించాయని చెప్పారు. పిడుగురాళ్లలో సౌజన్య హాస్పిటల్ నిర్వహిస్తున్న డాక్టర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన భార్య రూ.5 కోట్లు నష్టపరిహారం కోరుతూ కోర్టులో పిటిషన్ వేసింది. ఈ కేసులో ప్రమాదానికి కారణమైన వాహనం యొక్క ఇన్స్యూరెన్స్ కంపెనీ అయిన టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున లీగల్ మేనేజర్ రొక్కం గాయత్రి కుమారి, కోర్టులో ఆ కంపెనీ తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది ఎస్ఏ ఖాదర్‌లు ప్రత్యేక చొరవతో బాధితులతో జరిపిన చర్చల్లో 1.40 కోట్లు నష్టపరిహారం చెల్లించేందుకు రాజీ కుదిరింది. మరో వాహన ప్రమాదం కేసులో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చనిపోగా ఆయన భార్య, ఇతర వారసులు నష్టపరిహారం కోసం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో టాటా ఏఐజి ప్రతినిధులతో పాటు న్యాయవాది కె.శ్రీనివాసరావు జరిపిన చర్చల్లో రూ.1.10 కోట్లకు రాజీ కుదిరింది. మరో కేసులో ఫిజిక్స్ లెక్చరర్ వాహన ప్రమాదంలో చనిపోగా ఆమె భర్త పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు కోర్టులో నష్టపరిహారం కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో కూడా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్ఏ ఖాదర్, ఇతర అధికారులు జరిపిన చర్చల్లో రూ.70 లక్షలకు రాజీ కుదిరింది. కోల్డ్ స్టోరేజీలో నిలువ ఉంచిన మిర్చి టిక్కీలను హామీగా రైతులు తీసుకున్న రుణాల ఓవర్‌డ్యూ బాకీ రూ.2కోట్లు వసూలు కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రైతుల తోపాటు హామీగా ఉన్న శరత్‌చంద్ర కోల్డ్ స్టోరేజ్ పై దాఖలు చేసిన 58 కేసులు కూడా రాజీమార్గంలో పరిష్కారమయ్యాయి. రైతుల తరపున రూ.40 లక్షలు బ్యాంకుకు శరత్‌చంద్ర కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం చెల్లించింది. ఈ కేసులలో ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ్‌చక్రవర్తి, ఇతర న్యాయమూర్తుల సమక్షంలో ఇన్స్యూరెన్స్ కంపెనీ, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం బాధితులకు చెక్కులు అందజేశారు.

డ్రెయిన్‌ల పూడికతీత పనులు పక్కాగా చేపట్టాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో చేపట్టిన మేజర్, మైనర్ డ్రైన్లలో చేపట్టిన పూడికతీత పనులు పక్కాగా జరగాలని, పనులకు ముందు, అనంతరం ఫొటోలతో రిపోర్ట్ ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మేజర్, మైనర్ డ్రైన్లలో పూడికతీత పనులపై ప్రత్యేకదఅష్టి సారించామని, రానున్న వర్షాకాలంలో ఎక్కడైనా రోడ్ల డ్రైన్లలో నీరు వెళ్లకుండా రోడ్లమీద నిలిస్తే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులే భాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టెండర్ పొంది, పనులు ప్రారంభించని వాటిని, అగ్రిమెంట్ పొంది ఫీల్డ్‌లో కొంతమేర చేపట్టి, నిలుపుదల చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి రద్దు చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటీప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్‌కుమార్, ఈఈలు సుందర్రామి రెడ్డి, కోటేశ్వరరావు, మేనేజర్ బాలాజీ బాషా, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

మలివిడత భూ సమీకరణకు మిశ్రమ స్పందన



రాజధాని అమరావతి అభివఅద్ధి లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత భూసమీకరణకి రైతుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. 2015 లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలకి ఇప్పుడు ఉన్న భూముల ధరలకి తీవ్ర వ్యత్యాసం ఉందని రైతులు చెబుతున్నారు. రాజధాని 29 గ్రామాల్లో మెట్ట ప్రాంతాల్లో 10 ఏళ్ల క్రితం గరిష్టంగా రూ. 30లక్షల వరకు ఉండగా ప్రస్తుతం అమరావతి, తాడికొండ, పెదకాకాని మండలాల్లో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3కోట్ల వరకు పలుకుతున్నాయి. దీంతో ప్రస్తుతం ప్రభుత్వానికి భూములు ఇవ్వడానికి రైతులు వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ కింద రిటనబుల్ ప్లాట్‌లు తీసుకొని అమ్ముకోవడం కన్నా తామే ఎకరం పొలంలో వెంచర్లు వేసుకుంటే 3000గజాలు ప్లాట్ కింద తామూ అమ్ముకోగలమని మెజారిటీ రైతులు చెబుతున్నారు. దీంతో రైతుల లో పునరాలోచన ప్రారంభం అయింది. కొంత మంది టిడిపి అనుకూల రైతులు భూములు ఇవ్వడానికి తాము సిద్ధమేనని అయితే రిటన్ బుల్ ప్లాట్‌ల కేటాయింపు లో ప్యాకేజి పెంచాలని డిమాండ్ తెరపైకి తీసుకు వచ్చారు. 10 ఏళ్ల క్రితం ఉన్న ధరలను ప్రామాణికంగా తీసుకొని అప్పటి ప్యాకేజి నీ ఇప్పుడు అమలు చేయటం సరికాదని రైతులు వాపోతున్నారు. అంతేకాక పదేళ్ల క్రితం 29 గ్రామాల పరిధిలో తీసుకున్న రైతులకు ఇప్పటివరకు రిటర్న్ బుల్ ప్లాట్లు ఇవ్వలేదని అభివృద్ధి చేసిన ప్లాట్లు వారికే ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేదని ఈ పరిస్థితుల్లో ఇప్పుడు తాము భూములు ఇస్తే అభివఅద్ధి చేసిన ప్లాట్లు తమకు ఎప్పుడు ఇస్తారు... ఇన్ని వేల ప్లాట్లు ఒకేసారి విక్రయించుకోవడం సాధ్యమవుతుందా? అన్న ప్రశ్నలు రైతులను వేధిస్తున్నాయి. ఇప్పటికే అనేకమంది రైతులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అంతర్గత అవగాహన చేసుకుని ఎగరం 2 నుంచి 3 కోట్ల రూపాయలకు విక్రయిస్తే కొంత నగదు రూపంలోనూ కొన్ని ప్లాట్లు రూపంలోనూ ఇచ్చేలా ఒప్పందాలు కూడా జరిగాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆకస్మికంగా ప్రభుత్వం 44000 ఎకరాలను మలి విడత భూ సమీకరణకు తీసుకోవాలని నిర్ణయించడం ఆయా గ్రామాల్లోని రైతుల్లో యువర్ ఆందోళన ప్రారంభమైంది. మలి విడత భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న వారిలో అన్ని పార్టీల వారు ఉన్నట్లు తాడికొండ మండలం పొన్నెకల్లులో జరిగిన సభ నిరూపించింది. తాడికొండ మండలం పొన్నెకల్లులో భూ సమీకరణపై రైతుల ఆందోళన తో గ్రామ సభను అధికారులు రద్దు చేశారు. గ్రామసభకు వచ్చిన ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అధికారులకు నిరసన సెగ తగిలింది. భూ సమీకరణకు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. 'గో బ్యాక్' అంటూ నినాదాలు చేస్తూ, తమ భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. రోడ్డు పక్కన ఉన్నవారికి ఒకే ప్యాకేజీ లోపల ఉన్న వారికి ఒకే ప్యాకేజీ ఇవ్వటాన్ని మిగతా గ్రామాల్లో ఎక్కువ మంది రైతులు తప్పు పట్టారు. తాజా పరిణామాల నేపథ్యంలో రాజధాని వచ్చిన పదేళ్ల తర్వాత తాడికొండ మండలంలో భూములు ధరలు గణనీయంగా పెరిగిన మాట వాస్తవమేనని అందువల్ల రైతుల వాదనను ముఖ్యమంత్రి దఅష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కఅషి చేస్తానని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ కుమార్ ప్రకటించారు. మలి విడత భూ సమీకరణ వల్ల రాజధాని ప్రాంతంలో ఇప్పటికే క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా 44000 ఎకరాల భూ సమీకరణ ప్రకటనతో జిల్లావ్యాప్తంగా కొనుగోలు కూడా ఆగిపోయింది. 29 గ్రామాల పరిధిలో రైతులకు కేటాయించిన 54 వేల రిటన్ బుల్ ప్లాట్లతో పాటు తాజా భూ సమీకరణతో రైతులకు కొత్తగా కేటాయించనున్న మరో 70 వేల రిటర్న్ బుల్ ప్లాట్లు విక్రయానికి ఎంత సమయం పడుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఈ నేపథ్యంలో తమ భూములు తాము అమ్మేసుకుంటామని తమకే అధిక ధరలు వస్తాయని పలి విడత భూ సమీకరణ గ్రామాల్లోని రైతులు ఆశాభావంతో ఉన్నారు..

- ఏ.వి.డి. శర్మ